స్టేషన్ బయటకొచ్చి టైమ్ చూసుకున్నాను. పది దాటింది. చివరి బస్సు సరిగ్గా పదిగంటలకే అని తెలుసు. నా అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి గబగబా బస్టాండు వైపు నడిచాను. ఐదు నిముషాల్లో వచ్చేశాను. అప్పుడే చివరి బస్ వెళ్ళిపోతున్నది. ఇంకొక్క నిముషం ముందొచ్చినట్లయితే ఆ బస్‌లో ఉందును గదా! అనుకున్నాను. చుట్టుప్రక్కల ఎవరూ కన్పించలేదు.

అసలక్కడ లైట్లు లేకపోవడంతో కొంచెం చీకటిగా ఉంది. ఆకాశంలో చందమామ కొంచెం తనలోని వెలుగును ప్రసరింపజేస్తుండటం వల్ల దూరంలోని వస్తువులు అస్పష్టంగానైనా గోచరిస్తున్నాయి.


ఏమీ తోచటం లేదు నాకు. కొంచెంసేపు రైల్వే డిపార్ట్‌మెంట్ వాళ్ళను తిట్టుకున్నాను. ఎనిమిది గంటలకు రావల్సిన హౌరా ఇంజన్ చెడిపోవడం వల్ల రెండు గంటలు ఆలస్యంగా చేరుకుంది.

"ఇప్పుడేమి చేయడమా?" అని ఆలోచిస్తున్నాను. దరిదాపుల్లో రిక్షాలు కూడా లేవు. "అయినా పది కిలోమీటర్ల దూరం వస్తారా వాళ్ళు" అనుకున్నాను.

కాస్త దూరంలో ఎవరో నలుగురు మగవాళ్ళు రావడం కన్పించింది. దగ్గరకు వచ్చేకొలదీ వాళ్ళు తాగి తూలుతున్నట్లుగా గమనించాను. నాకు భయం వేసింది. త్రాగుబోతులంటే నాకు చచ్చేంత భయం.

అక్కడి నుండి వాళ్ళ కంటబడకుండా వెళ్దామనుకొని ఓ ప్రక్కగా అడుగులు వేశాను. కొంచెం దూరం వెనక్కి తిరిగి చూశాను. వాళ్ళు నా వెనకే వస్తున్నారు. నాలో ఆందోళన ఉధృతమైంది. పరుగెత్తడం కన్న మరో మార్గాంతరం లేదనుకున్నా. నన్ను చూసి వాళ్ళు కూడా పరుగులతో వెంటబడ్డారు. నాకు దూఢి అయిపోయింది. వీళ్ళ చేతికి చిక్కితే నా బతుకు బుగ్గిపాలేనని.

శక్తికొద్దీ పరుగెడుతున్నాను. భుజానికున్న లెదర్ బ్యాగ్ అంతకంతకూ బరువెక్కుతున్నట్లుగా ఫీలింగ్ కలుగుతోంది. ఆయాసంతో రొప్పు



**ఈ వారం శృంగారకథ**

# ఘన సుఖాప్తి

## —బుద్ధి యజ్ఞమూర్తి

వస్తున్నది. ఓ సందు కనిపించింది. అటు పరుగెత్తాను. సందు మలుపు తిరగబోతూ అప్రయత్నంగా వెనక్కి చూశాను. పట్టు వదలని విక్రమార్కుల్లా అనిపించారు వాళ్ళు. నాలో అంతకంతకూ భయం పెరిగిపోతున్నది. పరుగెత్తలేకపోతున్నాను.

'ఇలా అయితే నా పని ఖాళీ!' అనుకున్నాను.

ప్రక్కన ఓ ఇంటి గేటు కనిపించింది. ఓ ఆలోచన స్ఫురించింది. రొప్పుతూ, రోజుతూ వెళ్ళి గేటు తెరిచి గోడ చాటుకెళ్ళాను. ఓ రెండు నిముషాల తర్వాత 'అమ్మయ్య!' అని వూపిరి పీల్చుకున్నాను. ఆ వెధవలు నలుగురూ ముందుకెళ్ళిపోయారు.

ఇప్పుడు నా కర్తవ్యమేమిటో పాలుపోవడం లేదు. ఈ రాత్రి బజారులో నుండి వెళ్ళడమంటే నా శీలానికి గ్యారంటీ ఉండదు. 'ఈ రాత్రి ఎక్కడోచోట ఆశ్రయం పొంది తెల్లారగానే ఊరికెళ్ళిపోవాలి' ఈ ఆలోచన వచ్చిన వెంటనే అప్పటి వరకూ నేనున్న తాలూకు ప్రదేశం యొక్క ఇంటివైపు చూశాను. 'ఇక్కడనే ఉంటే సరిపోతుంది గదా' అన్పించింది. తలుపు వద్దకు నడిచాను. నేను తలుపు తట్టక మునుపే ఒక్కసారిగా తలుపులు తెరచుకున్నాయి.

ప్రాన్పడిపోయానొక్కసారిగా...............

★ ★ ★

నేను చెప్పిందంతా విని "ఏమైనా ప్రమాదం నుండి బయట పడ్డారు" అన్నాడతడు.

"అయినా పెళ్ళయ్యాక కూడా మీరు భర్తకు దూరంగా బి.ఎడ్. చదవడంలోని ఆంతర్యం ఏమిటో నాకు తెలీడం లేదు" అన్నాడు.

నవ్వాన్నేను. "నాకు చదువంటే మహా ప్రీతి. నేను పొద్దుటున్నా బి.ఏ. అయిపోగానే నా పెళ్ళి చేశారు. అయితే మా వారికి నా ఇంటరెస్ట్ గురించి చెప్పాను. ఆయన చాలా మంచివారవడంతో నేను నా చదువుని కొనసాగించడానికి వెంటనే ఆమోదం తెలిపారు."

"ఇంతకీ ఈ ఇంట్లో మీరొక్కరే ఉంటున్నారా?" ప్రశ్నించాను.

"లేదు దమయంతి గారూ!" అంటూ అతడు పడక్కుర్చీలో వెనక్కి వాలాడు. ఎందుకో ఆ క్షణంలో అతడి ముఖంలో నిరాశా దరంగాలు గోచరించాయి నాకు.

★ ★ ★

రెండు గంటలు లేటుగా ప్లాట్‌ఫాం మీదకొచ్చి ఆగింది హౌరా.

కంపార్ట్‌మెంట్‌లో ఎక్కి భార్య కిటికీ ప్రక్క సీటులో కూర్చున్నాక టిక్కెట్టు ఆమె చేతికిచ్చి బయటకొచ్చాడు. కిటికీ దగ్గరకొచ్చి ప్రయాణంలో



ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పాడు దేవానంద్.

"ఆ మాత్రం నాకు తెలవదా ఏంది?" మొరటుగా ఎదురు ప్రశ్న వేసింది రాజ్యలక్ష్మి. ఒక్క క్షణం మనసులో కలుక్కుమందతడికి. 'అయినా ఆమె ధోరణి క్రొత్తకాదు గదా!' అని సరిపెట్టుకున్నాడు.

అయినా ఏదో ఒకటి చెప్పాలి కదా అనుకొని "నా మనసులో నీ మీదే ఉంటుంది లక్ష్మీ! త్వరగా వచ్చేసేయ్" అనిమాత్రం అన్నాడు.

"అబ్బో! పెద్ద ప్రేమ ఒలకబోస్తున్నారు. మీ సంగతి ఎవరికి తెల్వదు. అంత వెట్టి బాగులదానిలా కన్పిస్తున్నానా! రెండు రోజుల్లో వచ్చేస్తా. అయినా అక్కడ ఉండిపోతానన్నట్లుగా ఎందుకంత ఇది! రాచకార్యమేమీ లేదులే!" ఒక్కసారిగా ఈసడించింది రాజ్యలక్ష్మి.

కంపార్ట్‌మెంట్‌లో వాళ్ళు ఆశ్చర్యంగా తమ వంకే చూస్తుండటంతో దేవానంద్ ముఖం పాలిపోయింది. ఇంకేమి మాట్లాడితే ఇంకెన్ని పెడర్థాలు తీస్తుందోనని నోరు మూసుకున్నాను.

రైలు బండి కదిలాక కసిగా 'ఛీ!' అనుకొని బయట కొచ్చేశాడు. అక్కడ ఓ క్షణం కూడా నిలబడాలని లేదు.

స్కూటర్ లోపల పడేసి మంచం పైన అలాగే వాలిపోయాడు.

అలసటగా ఉందతడికి. పెళ్ళయి రెండేళ్ళు తిరగకముందే దాంపత్య జీవితం మీద విరక్తి పుట్టుకొచ్చిందతడికి. పదిహేను వందల జీతంతో ఉద్యోగిగా స్థిరపడ్డ దేవానంద్ జీవితంలోనికి భాగస్వామిగా అడుగుపెట్టింది రాజ్యలక్ష్మి నెలరోజుల్లోనే ఆమె విశ్వరూపం తెలిసి హడలిపోయాడు. ఆమె వన్నీ గొంతెమ్మ కోర్కెలే! ఏ కొత్త వస్తువు కన్పించినా కొనాల్సిందే. బొత్తిగా దుబారా మనిషి. రెండు గదుల ఆ ఇంట్లో ఎక్కడ చూసినా సామానే!

జీతం సరిపోక అప్పులు కూడా చేయాల్సిన పరిస్థితి కల్పించిందతడికి. దేవానంద్ ఆదినుండీ సర్దుకుపోయే మనస్తత్వం. ఆమెతో పోట్లాటకు దిగక స్నున్నితంగా మందలించేవాడు. తమ ఆర్థిక పరిస్థితి వివరించేవాడు. ఇంతెత్తున ఎగ్గిరిపడేది.

కేవలం ఆ ఒక్క అవలక్షణమైతే ఫరవాలేదు. ఆడవాళ్ళకి వరంలాంటి సౌకుమార్యం గానీ, సున్నితత్వంగానీ రాజ్యలక్ష్మిలో లేవని తొలి కలయికలోనే అతడికి అవగతమై పోయింది. స్త్రీత్వం గురించి ఎంతగానో చెప్పాడు. ఆమె మారలేదు. దాంతో దాంపత్యంపైన దేవానంద్‌కి నిరాశ, నిస్పృహలు కలిగాయి. అయినా తప్పనిసరి అన్నట్లు జీవిత రథచక్రాల్ని ఎలాగో నడుపుకొస్తున్నాడు.

★ ★ ★

అతడి కథ నన్ను విచలితను చేసింది. ఓ క్షణం అతడిపైన జాలికూడా కలిగింది. అయితే నేనేం చేయగలను?

"టీ ఏమైనా తాగుతారా" అడిగాడు దేవానంద్.

"ఇప్పుడా? ఎందుకండీ నాకు నిద్రవస్తుంటేనూ!" అన్నాను ఆవులిస్తూ.

అతడు ఆశ్చర్యంగా నావైపు చూశాడు. అంతలోనే నా స్థితి అర్థమయినట్లు చిన్నగా నవ్వాడు.

"మీకు ఇబ్బంది కలుగదు కదా!" అంటూ సూటిగా నా వైపు చూశాడు. నేను అతడి చూపులను తప్పించుకుంటూ.

"ఏమీ లేదు!" అన్నాను.

"అయితే ఓ షరతు" అన్నాడు.

ఏమిటన్నట్లుగా చూశాను.

"ఉదయం ఆరుగంటలయ్యే లోపల మీరు వెళ్ళిపోవాలి. లేకపోతే రేపు మిమ్మల్ని ఈ చుట్టుప్రక్కలవాళ్ళు చూశారంటే...... అర్థమయ్యిందనుకుంటాను. ఇలా చెప్పాల్సి వచ్చినందుకు క్షమించండి" అన్నాడు.

అర్థమైందన్నట్లు "అలాగే!" అన్నా.

అతడు నన్ను బెడ్‌రూమ్‌లో పడుకోమని చెప్పి తను హాలులో పడుకోవడానికి వెళ్ళాడు. ఏవేవో ఆలోచనలు మనసుని ముట్టుకుంటుంటే మంచంపైన వాలాను. కంటిపైన నిద్రరావడం లేదు. అసహనంగా అటూ, ఇటూ దొర్లాడాను. శ్రీవారు గుర్తుకొచ్చారు. ఆయనను గూర్చిన తలపులతో ఎప్పటికో నిద్రలోకి జారుకున్నాను.

ప్రక్కన ఏదో శబ్దమయ్యింది. హఠాత్తుగా మెలకువ వచ్చింది నాకు. కళ్ళు విప్పి అటువైపు చూశాను. ఏదో నల్లటి ఆకారం నెమ్మదిగా కదులుతుంది.

అంతే! ఒక్కసారిగా కెవ్వున కేకవేశాను.

"ఏమైంది?" అంటూ దేవానంద్ గదిలోకొచ్చి లైటు వేశాడు. అక్కడున్న పిల్లి చటుక్కున పారిపోయింది.

"పిల్లా!" అన్నాడు నవ్వుతూ దేవానంద్.

నాకు ఇంకా ఒణుకు తగ్గలేదు. నా పరిస్థితి గమనించి దగ్గరకు వచ్చాడు. "అరే! ఎందుకలా భయపడ్తున్నారు" అంటూ చొరవగా వచ్చి మంచం పైన కూర్చున్నాడు.

"రిలాక్స్. దమయంతీ! రిలాక్స్" అంటూ నా భుజాలపైన చేతులు వేశాడు. ఆ స్పర్శ ఇష్టంగా ఉన్నట్లు నా కళ్ళు అరమోడ్పులయ్యాయి. ఆ చేతులు తొలగించలేకపోయాను.

ఉన్నట్లుండి అతడు నన్ను గాఢంగా కౌగలించుకున్నాడు. ఎముకలు విరిగిపోతున్నాయేమో అన్పించింది.

ప్రతిఘటించలేక పోతున్నాను. నాలో ఏ మూలో కోరిక పడగవిప్పుతున్నదా?!!

దేవానంద్ నా మెడక్రింద పెదవులతో సున్నితంగా ముంబిస్తుంటే నా నరాలు గిలగిలమన్నాయి. అతడు తన కుడిచేతి చూపుడు వేలిని నా నుదుటిపైన పెట్టి, ముక్కుమీదుగా



## సెలెస్ కోరిక

ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి మోనికా సెలెస్ ఇకపై ఆడదంట. కారణం ఏమిటంటే — నాకు మడోన్నా అంటే ఎంతో ఇష్టం. ఆమెలా నటివి కావాలి ఉంది అంటోంది. కానీ, ప్రేమలో పడ్డ మోనికా ప్రస్తుతం గర్భంతో ఉంది కనుకనే టెన్నిస్ ఆడటంలేదని అంటున్నారు.

రానిచ్చి నా పెదవులను తాకించి చటుక్కున వేలిని తీసి తన పెదవులతో నా అధరాలను కసిగా నలిపేస్తుంటే నా కళ్ళు మత్తుతో మూసుకు పోయాయి.

అప్పుడు మొదలయ్యింది ముద్దుల వర్షం అతడు ఒళ్ళంతా నన్ను ముద్దుతో నింపేస్తుంటే ఆగలేక బలంగా కౌగలించుకున్నాను.

అతడు తన చేతులతో చాకచక్యంగా నా జాకెట్ హుక్స్ తీసేసి బ్రా స్ట్రాప్ ఊడదీసి...............

ఆచ్ఛాదన లేకుండా ఉన్న నా స్తనాలను అతడు తన ముఖంతో రుద్దుతుంటే నన్ను నేను మర్చిపోయి పిచ్చిగా అతడి వీపుని నా గోళ్ళతో చీరాను. అయినా అతడేమీ చలించకుండా తన చేతుల్తో నున్నని నా పొట్టపై నాదం పలికిస్తుంటే............

నా ప్రయత్నం లేకుండానే అతడిని నాలో ఇముడ్చుకున్నాను. శృంగార జలధిలో మునిగిపోయాను. ఇంతలో ఏదో అపశృతి.........

★ ★ ★

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాను. ఒళ్ళంతా చెమటతో ముద్దయ్యింది. వేడి నిట్టూర్పులు వస్తున్నాయి. ఓ గాడ్! ఇదంతా స్వప్నమేనా! అయినా ఇదేమిటి? పరపురుషుడి గురించి ఇటువంటి చెడుకలా! అయినా కలలో నా ప్రతిస్పందన ఎందుకలా అసహజంగా ఉంది. నిజంగా అసహజమేనా? అతడి పొందుకోసం నా

మనసు ఆరాటపడుతుందా! ఛీ! మనసెందుకు ఆరాటపడుతుంది! ఈ శరీరమే! పాడు శరీరం! అయితే ఇప్పుడు తను చేసింది మానసిక వ్యభిచారం కాదా! ఎందుకు దానికింత పెద్ద మాటలు." ఏమేమో అనుకోవడం మొదలు పెట్టాను. అయితే ఆ కల తియ్యగానే ఉన్నట్లనిపించింది.

ఇంక నిద్రపట్టలేదు. లేచి లైట్ వేసుకున్నాను. ఐదుంపావు. చీర సరిగా ఉందో లేదో చూసుకున్నాను. హాల్‌లో కొస్తే ప్రశాంతంగా నిద్రపోతూ కన్పించాడు దేవానంద్. "ఇటువంటి ఉత్తముడితోనా తను...... ఛా!" అతడు ఉత్తముడు గనుక ఆ కల వచ్చినా ఫర్వాలేదని మరల అన్పించింది. నా ఆలోచనలకు నాకే నవ్వు వచ్చింది. నిజంగా ఆ అనుభవం నా మనసులో స్థిరనివాసం ఏర్పరచుకుంది.

ఆరుగంటలు కాకముందే దేవానంద్‌కు 'థాంక్స్' చెప్పి రాత్రి తాలూకు అనుభూతితో మనసు శ్రీవారి కలయిక కోసం ఆరాటపడ్తుండగా వడివడిగా ఆ ఇంట్లో నుండి బయటపడ్డాను. ●


రు. 1,50,000ల బహుమతులు గెలుపొందండి ఎంట్రీఫీజులేదు



| | | |
|---|---|---|
| 17 | 16 | 21 |
| 22 | 18 | 14 |
| 15 | 20 | 19 |

మొదటి బహుమతి: బజాజ్ స్కూటర్ లేక వి.సి.ఆర్.
కన్సోలేషన్ ప్రైజ్: కలర్ టి.వి. రు. 600 లకే లేక జపాన్‌మోడల్ నేషనల్ టూ-ఇన్-వన్ రు. 400 లకే వైర్‌లింక్ పద్ధతి ద్వారా.
పోస్ట్‌కార్డ్ మీద పైన చూపించిన విధంగా తొమ్మిది చదరపు గళ్ళు తయారుచేయండి. ఎటుకూడినా 57 వచ్చేలా 15 నుంచి 23 అంకెలు ఉపయోగించండి. ఒక అంకెను

| | | |
|---|---|---|
| | | 22 |
| | 19 | |
| 16 | | |

ఒకేసారి ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ పోస్ట్‌ద్వారా 10 రోజులలో పంపండి. మొదటి ఇరవై ఎంట్రీలకు ఫోటోగ్రాఫిక్ కెమేరా ఫ్రీ.

AIR LINKERS (W-62)
P.B: 4918, S.J. ENCL. NEW DELHI-110 029.